# విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీస్

## పత్రిక ప్రకటన

## హైవే రోడ్ సేఫ్టీ వాహనముల ట్రాఫిక్ సిబ్బందికి స్త్రేక్చర్ మరియు ఫస్ట్ ఎయిడ్ కిట్ లు పంపిణి కార్యక్రమం

ది.10.06.2017 ది వెన్న్యు ఫంక్షన్ హాల్ నందు విజయవాడ సిటీలో రోడ్ ప్రమాదముల నివారణ మరియు బాదితులకు తక్షణ వైద్య సేవలు లక్ష్యముగా శ్రీ డి. గౌతం సవాంగ్, ఐ.పి.ఎస్., కమీషనర్ అఫ్ పోలీస్ వారు 11 హైవే రోడ్ సేఫ్టీ వాహనముల ట్రాఫిక్ సిబ్బందికి స్త్రేక్చర్లు మరియు ఫస్ట్ ఎయిడ్ కిట్ లు పంపిణి కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమమునకు శ్రీ పి.వి. రమణ మూర్తి, మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్ర హాస్పిటల్స్, శ్రీ ఎం.సి. దాసు, రిటైర్డ్ ప్రొఫెసర్, శ్రీ కాంతి రాణ టాటా, ఐ.పి.ఎస్., డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్ ట్రాఫిక్, శ్రీ అశోక్ కుమార్, డి.సి.పి, శ్రీ పాలరాజు, డి.సి.పి, శ్రీ అమర్నాధ్, డి.సి.పి మరియు ట్రాఫిక్ వార్డెన్ లు 100 మంది హాజరైనారు.

శ్రీ డి. గౌతం సవాంగ్, ఐ.పి.ఎస్., కమీషనర్ అఫ్ పోలీస్ వారు మాట్లాడుతూ విజయవాడ సిటీ పరిదిలో రోడ్ ప్రమాదముల నివారణకై చర్యలు చేపట్టామని, రోడ్ ప్రమాదములలో అధిక శాతం నేషనల్ హైవేలపై నమోదు అవుతున్న దృష్ట్యా గౌరవ డి.జి.పి. గారు 11 హైవే రోడ్ సేఫ్టీ మొబైల్స్ విజయవాడ సిటీ కి కేటాయించారని అన్నారు. ఈ 11 వాహనములను నేషనల్ హైవేలు 16,65 మరియు 30 లపై ప్రతి రోజు 24 గంటలు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు. విజయవాడ ఆంధ్ర హాస్పిటల్స్ యాజమాన్యం సహకారముతో 11 మొబైల్స్ లో విధులు నిర్వహిస్తున్న 75 మంది ట్రాఫిక్ సిబ్బందికి **బేసిక్ లైఫ్ సపోర్ట్** పై శిక్షణ ఇచ్చామని అన్నారు. రోడ్ ప్రమాద బాదితులకు తక్షణమే ప్రాదమిక చికిత్స అందించడము, అంబులెన్సు అందుబాటులో లేకుంటే హైవే సేఫ్టీ వాహనములోనే దగ్గరలో ఉన్న హాస్పిటల్ కి తరలించటం పై శిక్షణ ఇచ్చామని అన్నారు. దీనిలో భాగముగానే 11 హైవే రోడ్ సేఫ్టీ వాహనములకు స్త్రేక్చర్లు మరియు ఫస్ట్ ఎయిడ్ కిట్ లు పంపిణి చేసామని అన్నారు.

గత 03 నెలల కాలములో 11 హైవే రోడ్ సేఫ్టీ మొబైల్ సిబ్బంది 78 రోడ్ ప్రమాదములు జరిగిన ప్రదేశములకు తక్షణమే హాజరై 63 మందిని హాస్పిటల్స్ కి తరలించారని అన్నారు.

| Month | No. Accident cases attended | No. Of victims shifted to hospitals |
|---|---|---|
| April | 45 | 41 |
| May | 27 | 19 |
| June(As on 09.06.2017) | 06 | 03 |
| TOTAL | **78** | **63** |

01.04.2017 తేదిన 11 హైవే రోడ్ సేఫ్టీ వాహనములను విజయవాడ సిటీకి కేటాయించారని, గత రెండు నెలల కాలములో విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీస్ సమిష్టి కృషితో రోడ్ మరణాలు తగ్గుముఖం పట్టాయని అన్నారు.

- ఏప్రిల్-2016 లో 26 మరణములు సంభవించగా, ఏప్రిల్-2017 లో 18 మరణములు మాత్రమే సంభవించి 30.7% తగ్గుదల నమోదయ్యిందని అన్నారు.
- మే-2016 లో 37 మరణములు సంభవించగా, మే -2017 లో 30 మరణములు మాత్రమే సంభవించి 18.9% తగ్గుదల నమోదయ్యిందని అన్నారు.
- ఏప్రిల్ మరియు మే -2016 రెండు నెలల కాలములో 63 మరణములు సంభవించగా, ఏప్రిల్ మరియు మే -2017 లో 48 మరణములు మాత్రమే సంభవించి 23.8% తగ్గుదల నమోదయ్యిందని అన్నారు.

Comparative statement of fatalities for the months of April and May 2016 and 2017:

| YEAR | APRIL | | MAY | | TOTAL | |
|---|---|---|---|---|---|---|
| | Accidents | Deaths | Accidents | Deaths | Accidents | Deaths |
| 2016 | 25 | 26 | 37 | 37 | 62 | 63 |
| 2017 | ***18*** | ***18*** | ***28*** | ***30*** | ***46*** | ***48*** |

- ఏప్రిల్-2017 లో 18 మరణములు మాత్రమే సంభవించాయని, 2011 నుండి 2016 వరకు అన్ని సంవత్సరములో ఏప్రిల్ నేలలతో పోలిస్తే 2017, ఏప్రిల్ లో అత్యల్ప మరణాలు నమోదయయ్యని అన్నారు.
- ఏప్రిల్ మరియు మే -2017 లో 48 మరణములు మాత్రమే సంభవించాయని, 2011 నుండి 2016 వరకు అన్ని సంవత్సరములో ఏప్రిల్, మే రెండు నేలల కాలముతో పోలిస్తే 2017 లో అత్యల్ప మరణాలు నమోదయయ్యని అన్నారు.

రాష్ట్ర విభజన, నూతన రాజదాని ప్రాంతముగా విజయవాడను ప్రకటించటం దృష్ట్యా వాహనముల రద్దీ గణనీయముగా పెరిగినప్పటికీ విజయవాడ సిటీ పోలీస్ సమిష్టి కృషితో రోడ్ మరణములను నివారించ గలిగామని అన్నారు. రోడ్ ప్రమాదముల నివారణకై స్వచ్ఛంద సంస్థలు మరియు నగర ప్రజలు బాగస్వాములు కావాలని కోరినారు.

@@@